RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | సంపుటి: 11 | సంచిక : 410 | ఎడిటర్: చింతల రామకృష్ణ | గురువారం, 11 జూలై 2024 | పేజీలు: 8 | వెల: రూ.3/-

**మంచిమాట**

పైవారితో గౌరవంగా
సాటివారితో స్నేహంగా మెలగడం
కాదు, తనకన్నా తక్కువవారితో
మెలిగే తీరే వ్యక్తిత్వానికి
అద్దం పడుతుంది.



### ఇందిరమ్మ రాజ్యంలో

# జర్నలిస్టులకు రక్షణ లేదా?

- ఓయూలో జర్నలిస్టు అరెస్టు..
- కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్
- జర్నలిస్టుల పట్ల పోలీసుల వైఖరిని ఖండించిన కేటీఆర్
- నిన్న బల్కంపేటలో మహిళా జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆగ్రహం
- ఈరోజు ఓయూలో రిపోర్టర్ గల్లా పట్టి అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపాటు

హైదరాబాద్

ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు రక్షణ లేదా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తుంటే... విధి నిర్వహణలో భాగంగా కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ వద్ద డీఎస్సీ - మిగతా3లో

# కలెక్టర్లదే బాధ్యత

- ఆర్ఆర్ఆర్ భూ సేకరణపై కీలక ఆదేశాలు
- భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచన
- నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలి
- కలెక్టర్లు రైతులతో పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలి




హైదరాబాద్

జాతీయ రహదారులకు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలని ఆదేశించారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండటం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండటంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావట్లేదని కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులతో పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వేరుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఎన్ హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం (ట్రైపార్టియేట్ అగ్రిమెంట్) కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటంకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్‌మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును - మిగతా3లో

# భారత్‌తో తమది వ్యూహాత్మక భాగస్వామ్యం

- భారత్-రష్యా సంబంధాలపై స్పందించిన అమెరికా
- భారత్-రష్యా మైత్రిపై ఆందోళన ఉన్నప్పటికీ తమది వ్యూహాత్మక భాగస్వామ్యమని వెల్లడి
- రష్యాతో సంబంధాలపై తమకు పూర్తి స్పష్టత ఉందన్న అగ్రరాజ్యం
- భారత ప్రధాని మోదీ రష్యాతో పాటు జెలెన్‌స్కీతోనూ మాట్లాడారన్న అమెరికా
- భారత్, రష్యా మధ్య ఎంతోకాలంగా ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయి



### వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి

# అనవసర రాద్ధాంతం చేయొద్దు



- ఫోన్ ట్యాపింగ్ విషయంలో మీడియా సంయమనం పాటించాలి
- ఫోన్ ట్యాపింగ్ కేసుపై హై కోర్టు కీలక ఆదేశాలు
- కొన్ని పత్రికల్లో జడ్జి పేరు, మొబైల్ నెంబర్ ప్రచురించినట్లు కోర్టు ప్రస్తావన
- ఫోన్‌టాపింగ్ కేసుకు సంబంధించిన వార్త రాసేటప్పుడు మీడియా జాగ్రత్తగా ఉండాలి

హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ హై కోర్టులో ఈరోజు (బుధవారం) విచారణ జరిగింది. ఈ కేసుపై ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ విషయంలో మీడియా సంయమనం పాటించాలని సూచించింది. వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసర రాద్ధాంతం చేయొద్దని స్పష్టం చేసింది. జడ్జీలు వారి కుటుంబ సభ్యుల పేర్లు ఫోన్ నెంబర్లు, - మిగతా3లో




### మోదీ హయాంలో పెచ్చుమీరిన నిరుద్యోగం

- యూపీలో స్మార్ట్ సిటీని రూపొందిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది
- కాషాయ పాలకుల హయాంలో ఎటుచూసినా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి
- నిరుద్యోగం విపరీతంగా పెరిగింది
- యువత ఉద్యోగాల కోసం వీధుల చుట్టూ తిరుగుతున్నారు

# పోలీస్ బాస్ డీజీపీగా జితేందర్

- శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం
- సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి
- నూతన డిజిపి జితేందర్
- ప్రస్తుత డీజీపీ రవి గుప్తాను హోం శాఖ ప్రధాన కార్యదర్శిగా బదిలీ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ దేయంగా పోలీస్ శాఖ పని చేస్తుందని సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలంగాణ నూతన డిజిపి జితేందర్ అన్నారు తెలంగాణ డిజిపి కార్యాలయంలో ఈరోజు సాయంత్రం జితేందర్ రాష్ట్ర డిజిపిగా పదవీ బాధ్యతలు తీసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ జితేందర్ తనపై నమ్మకంతో రాష్ట్ర డిజిపిగా నియమించినందుకు ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు తెలంగాణ రాష్ట్రం ప్రశాంతంగా ఉందని రాబోవు రోజుల్లో ప్రణాళిక బద్దంగా మరింత కృషి చేస్తామని జితేందర్ తెలిపారు - మిగతా3లో

# పర్వేద మాజీ ఎంపీటీసీ చేగూరి వెంకట్ రెడ్డి కి ఘనంగా సన్మానం



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: శంకర్పల్లి మండల పరిధి పర్వేద గ్రామంలో ఐదు సంవత్సరాల పదవీ కాలం విజయవంతంగా ముగించుకున్న సందర్భంగా పర్వేద ఎంపిటిసి వెంకటరెడ్డికి పర్వేద గ్రామ ప్రజలు యువజన సంఘాలు శాలువాలతో పూలమాలలతో స్వీట్లు పంచి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్వేద మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ ... ద్ధితో అహర్నిశలు పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లిన యువ నాయకుడు వెంకట్ రెడ్డి అని కొనియాడారు. రానున్న రోజుల్లో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు పొంది, ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, వార్డ్ మెంబర్స్, రవీందర్, నాగేష్, బుచ్చిరెడ్డి, వెంకటేష్, జంగయ్య, కో ఆప్షన్ సభ్యులు, సుధాకర్ గౌడ్, జాంగిరి, జైపాల్ రెడ్డి, సుబన్ రెడ్డి ,గ్రామ పంచాయతీ అధికారి వసంత, కారోబార్ యాదగిరి, కిష్టారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, సత్యనారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రావణ్,కుమార్, బద్రి వెంకటేష్ గౌడ్, బద్రి కుమార్, బైండ్ల జగదీష్, బైండ్ల వెంకట్, తొంట చందర్, బోడ జేలంధర్, సిద్దులూరి లక్ష్మణ్, పండిత్ గౌడ్, ప్రకాష్, బుగ్గ శ్రీకాంత్ గౌడ్, కటికే సతీష్, ఖాదర్, బద్రి యాదయ్య, వాటర్ రవి, యువజన సంఘాలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలికి ఘన వీడ్కోలు



మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :- ప్రతి ఉపాధ్యాయులకు వీడ్కోలు అనేది ఎప్పటికి తీపి గుర్తుగానే ఉంటుంది.సుదీర్ఘ కాలం ఓకే పాఠశాలలో పనిచేసి బదిలీ పై వెళ్తున్న మనోహరాబాద్ మండలం లోని పర్కిబండ మధిర గ్రామం తుపాకుల పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు మాలతి 12 సంవత్సరాలు పనిచేసి కుచారం కు బదిలీ కగా ఉపాధ్యాయురాలుకి బుధవారం విద్యార్తులు,పాఠశాల కమిటీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్ని రోజులు తమ గ్రామ పాఠశాలలో పనిచేసి పిల్లలకు విద్య నేర్పిన మేడం కి తాము రుణపడి ఉంటామని విద్యా కమిటీ సభ్యులు,తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యా కమిటీ చైర్మన్ ముత్యాలు, నాగభూషణం,కిష్టయ్య,కొమురెల్లి,సత్యనారాయణ,శ్రీశైలం మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓయూలో జర్నలిస్టులపై పోలీసుల దాడి- అక్రమ అరెస్టు

## - ఖండించిన టీడబ్ల్యూజేఎఫ్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్: హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు అరెస్టు చేయడం దారుణమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర అద్యక్షులు మామిడి సోమయ్య , ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి, వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులను వెంటనే విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ దుర్మార్గమైన చర్యకు పాల్పడిన పోలీసులపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరారు.

భవిష్యత్తులో జర్నలిస్టుల పై పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడితే సహించేదిలేదని వారు హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చొరవచూపాలని వారు కోరారు.

# పార్టీ శ్రేణుల మధ్య ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి పి మాణిక్యం: సంగారెడ్డి జిల్లాలో శాసనసభ నియోజకవర్గమైన కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో గల పార్టీర్యాలయం ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకు కట్ చేసి స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు గారి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం అందరూ ముక్తకంఠంతో ఎమ్మెల్యే మాణిక్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జైరాబాద్ నియోజకవర్గం లో ప్రతి సంవత్సరం జరుపుకుని జన్మదిన వేడుకలకు అందరూ హాజరు కావడం సంతోషంగా ఉందని శాసనసభలు మాణిక్ రావు సంతోషం వ్యక్తం చేశారు.

# మానవత్వం చాటుకున్న మైనారిటీ యువకుడు అహ్మద్..



మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మహారాష్ట్ర కు సంబంధించిన రాహుల్ అనే యువకుడు ఐటిసి కంపెనీలో ఉద్యోగరీత్యా పని చేస్తున్నా తన మిత్రుడు వద్దకు వచ్చిన సందర్భంగా ఇద్దరు మిత్రులు కలిసి దేవుని దర్శనానికి హైదరాబాద్ కు వెళ్ళినారు. మరియు తిరుగు ముఖంలో ప్రయాణిస్తుండగా మేడ్చల్ కు వచ్చి ఒక ఆటో ఎక్కి మనోహరాబాద్ స్టాప్ వద్ద దిగుతున్న సమయంలో తన వద్దనున్న బ్యాగును మరచి దిగడం జరిగింది ఇంటికి వచ్చిన తర్వాత బ్యాగు లేదని జ్ఞాపకం వచ్చి తిరిగి ఆటో వద్దకు రాగా ఆటో అక్కడి నుండి వెళ్ళిపోయింది అయితే బ్యాగు పోయిందని ఆందోళనచెందుతూ అక్కడున్న తూప్రాన్ బి ఆర్ ఎస్ కార్యకర్త మైనార్టీ సభ్యుడు అహ్మద్ ను అడగగా తను వీరిని పూర్తి వివరాలను అడగడం జరిగింది. వారు ఎక్కిన ఆటోకు జయం అనే టైటిల్ రాసి ఉండడంతో అహ్మద్ అనే యువకునీ సహాయంతో టోల్ గేట్ వద్ద ఉన్న సీసీ కెమెరాల సిబ్బంది సహాయంతో ఆటోను పరిశీలించగా ఆ ఆటో పెద్ద శివునూరు వాస్తవ్యుడు అని తెలియగా మిగతా ఆటో వాహనదారులను ఫోన్ ద్వారా విచారణ చేయగా అతని చిరునామాను ఇవ్వడం జరిగింది.

అనంతరం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లోకి వెళ్లి ఏ ఎస్ ఐ.కృష్ణ తో వివరించారు. అతని పిలిపించి అడగగా ఆబ్యాగులో 35 వేల నగదు, 30,000 కెమెరా, 15000 వేల ఖరీదు గల సెల్ఫోన్ చదువుకున్న సర్టిఫికెట్లు ఉన్నాయి. పోలీసుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సభ్యుడు అహ్మద్ సహాయ సహకారులతో తిరిగి తన బ్యాగు తనకు దక్కడంతో మహారాష్ట్రవాసి రాహుల్ సంతోషాన్ని వ్యక్తపరిచాడు.

# సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కౌన్సిలర్

## - భవాని రాఘవేందర్ గౌడ్



మేడ్చల్ వాస్తవ తెలంగాణ: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులోని పలు కాలనీల్లో జరుగుతున్న సిసి రోడ్డు పనులను వార్డు కౌన్సిలర్ భవాని రాఘవేందర్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భవాని రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ వార్డులో అన్ని గల్లీలలో రోడ్లను సుమారు పూర్తి చేశామన్నారు. డ్రైనేజీ పనులు కూడా కొనసాగుతున్నట్లు తెలిపారు. వార్డును సమస్యలు లేకుండా తీర్చడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు

# ఘనంగా వడ్డేపల్లి నరసింగ్ రావు జయంతి వేడుకలు



కూకట్ పల్లి జులై 10 (వాస్తవ తెలంగాణ ): కూకట్ పల్లిలో స్వర్గీయ వడ్డేపల్లి పల్లి నర్సింగ్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూఖనిజా అభివృద్ధి శాఖ మాజీ చైర్మన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, దివంగత నేత కీ"శే శ్రీ వడ్డేపల్లి నర్సింగ్ రావు గారి 72'వ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి 121 డివిజన్ తాండ్రపాపారాయుడు సర్కిల్ లో ఉన్న వి.ఎన్.ఆర్ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి, వి.ఎన్.ఆర్ తనయుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వేడుకల్లో పాల్గొని తండ్రిగారి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు,అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్సనపల్లి సూర్యారావు తో కలిసి కేక్ కట్ చేసరు . అనంతరం వారు మాట్లాడుతూ కీర్తిశేషులు వడ్డేపల్లి నర్సింగరావు పుట్టినరోజు వారి అభిమానులతో అనుచరులతో శ్రేయోభిలాషులతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు భౌతికంగా మన మధ్య లేకున్నా వారి యొక్క జ్ఞాపకాలు మన మదిలో ఎప్పటికీ ఉండిపోతాయని తెలియజేశారు, అదేవిధంగా వారు పేద ప్రజల అభివృద్ధి కోసం అనుక్షణం ఆలోచిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడినటువంటి సేవపరుడు, కూకట్ పల్లి రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి వి.ఎన్.ఆర్ అందరివాడుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. కూకట్ పల్లి వడ్డేపల్లి, జోహార్ వి.ఎన్.ఆర్ అన్న నినాదాలతో ప్రాంగణమంతా అభిమానులు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వి.ఎన్.ఆర్ శిష్యులు, కాంగ్రెస్ నాయకులు వి.ఎన్.ఆర్ అభిమానులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

## - ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు లేని పరిశ్రమల అనుమతులను వెంటనే రద్దు చేయాలి






గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి పారిశ్రామికవాడలోని పరిశ్రమలలో పనిచేస్తున్నటువంటి ప్రతి కార్మికునికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కార్మికుల హక్కుల సాధన దినోత్సవం పురస్కరించుకొని న్యూల్యాండ్ పరిశ్రమ సిఐటియు జెండా వద్ద కార్మికులు ప్రకాడ్లతో నిరసన వ్యక్తం చేశారు బుధవారం కార్మికుల హక్కుల సాధన దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సిఐటియు నాయకులు శ్రీధర్ రావు తెలిపారు బొంతపల్లి పారిశ్రామిక వాడలో ఉన్నటువంటి అన్ని పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 వేలతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని లేని పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి పరిశ్రమల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిఐటియు యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎస్ వెంకటేష్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ నరసింహా గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎస్ దేవేందర్, కమిటీ సభ్యులు, కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖని కోర్టుల లో నూతనంగా ఏ జి పి ల నియామకం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్యమొబైల్ రాజు)గోదావరిఖని అడిషనల్ జిల్లా కోర్టు అడిషనల్ జిపిగా జాగిరి రాజయ్య సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా నడిపెల్లి కిషన్ రావు మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకి ఏజిపి గా చిలకల పద్మజ లను పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ నియమించడం జరిగింది ఈ నియామకం పట్ల గోదావరిఖని బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మరియు సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. తమ నియమకానికి కృషిచేసిన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు

# ఏమ్మెల్యే గాంధీ ని కలిసిన ఎల్లమ్మ బండ క్రైస్తవలు



కూకట్ పల్లి జులై 10 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి మున్సిపల్ / శేర్లింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండకు చెందిన క్రైస్తవులు బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే కార్యాలయం లో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని కలిసరు. ఎల్లమ్మబండలో గల సమాధుల తోట సమస్యలు వివరించారు అనంతరం క్రైస్తవ సమాధుల తోట నూతన కమిటీ నియమించబోతున్న విషయాన్ని తెలియజేశారు. సమాధుల తోటకు భవిష్యత్తులో జరగాల్సిన అభివృద్ధికి కొరకు కావలసిన నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో నిక్ నార్, జాన్, భాస్కర్, జగదీష్, బుల్లెట్ రవి, చంద్రయ్య, సురేష్, మల్లేష్, దైవ సాహాయం(చిన్న), సిద్దయ్య, మీరయ్య, ప్రభాకర్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# సున్నం చెరువు పార్క్ లో మౌలిక వసుతులు కల్పించాలని వినతి



కూకట్ పల్లి జులై 10 (వాస్తవ తెలంగాణ ): కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ లో బుధవారం కార్పొరేటర్ సబిహా గౌసిద్దీన్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రాక్ గార్డెన్ (సున్నం చెరువు పార్క్) అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , మార్నింగ్ వాకర్స్ మౌలిక వసతులు కల్పించాలని కోరగా ఎమ్మెల్యే తక్షణమే అధికారులకు నిధులు మంజూరు చేస్తామని దానికి తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. తులసి నగర్ కాలనీ వాసులతో కలిసి కాలనిలో పర్యటించారు. స్థానికుల వినతి పాత్రలను స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు నెలలుగా నీటి ఎద్దడి తో బాధపడుతున్నారని, వీధి ద్వీపాలు వెలగడం లేదని, బస్తీలో ఉన్నటువంటి ఆరు ట్రాన్స్ఫార్మర్ లకు ఫెన్సింగ్ వేయాలని, నిత్యం విద్యాబోధనకు వెళ్లే విద్యార్థులకు ప్రమాదకరంగా ఉందని తక్షణమే ఫెన్సింగ్ వేయించాలని, శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాలను మార్చాలని, అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, జిహెచ్ఎంసి అధికారులు ఈ ఈ సత్యనారాయణ, ఏ ఈ రంజిత్, జలమండలి అధికారులు డీజీఎమ్ రవి, లైన్ మెన్ మొగులయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ బలరాం, వీర రెడ్డి, పిల్లి తిరుపతి, నాగుల సత్యం, సంజీవ్ రెడ్డి, కొండల్ రెడ్డి, నూర్, జావీదుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి నాయకులు జూపల్లి నరేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినా ఎంపీ ఈటేలా రాజేందర్



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ బిజెపి సీనియర్ నాయకులు కార్యదర్శి జూపల్లి నరేష్ జన్మదినం సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆశీర్వదించి శాలువాతో సన్మానించి దినదినా అభివృద్ధి చెందుతూ, అష్టైశ్వర్యా, అయూరారోగ్యలతో ఉండలని శుభాకాంక్షలు తెలియచేసారు.

# సరిహద్దుల్లో 108 కేజీల బంగారం స్వాధీనం

భారత్–చైనా సరిహద్దుల్లో బంగారం అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను ఇండో–టిబెటిన్ బోర్డర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 108.060 కేజీల 108 బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దుల్లో పెట్రోలింగ్ సందర్భంగా నిందితులు పట్టుబడ్డట్లు పోలీసులు తెలిపారు. అయితే, సరిహద్దుల్లో ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని పట్టుకోవడం ఐటీబీపీ చరిత్రలో ఇదే తొలిసారి.

# నేతన్నలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలి

**– గంజి మురళీధర్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



: నేతన్నలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలి అని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ అన్నారు. మోత్కూర్ మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో చేనేత కార్మికుల సమావేశం జరిగింది. గుండు వెంకటనర్సు మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత మరియు పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, మగ్గం నడవాలి నేతన్న బతకాలి నేతన్నకు చేయుతనిద్దాం అనే నినాదంతో నేతన్న పోరుయాత్ర ఈ నెల 7 న సిరిసిల్లలో ప్రారంభించి, రాష్ట్ర వ్యాప్తంగా చేనేత మరియు పవర్ లూమ్ కేంద్రాలలో బస్సు యాత్ర జరిపి, జులై 15 న హైద్రాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద పెద్ద సభ జరపాలని నిర్ణయం జరిగిందని. దీనికి స్పందించిన చేనేత మంత్రి గౌరవ తుమ్మల నాగేశ్వరావు, కమిషనర్, సైలజ రామయ్య ఐఏఎస్ చేనేత మరియు పవర్ లూమ్ కార్మికులను, నాయకులను, సచివాలయానికి పిలిచి, చర్చించి, కొద్దిగా టైమ్ ఇవ్వండి. బడ్జెట్ లో నిధులు కేటాంచి, ప్రస్తుత పథకాలు అమలు చేస్తామని, చెల్లించ వలసిన బకాయిలు విడతల వారీగా చెల్లిస్తామని, తెలిపారు. కార్మికులకు పని కల్పించెందుకు, ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, సహకార ఎన్నికలతో పాటు అన్ని సమస్యలు పరిస్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో, నేతన్న పోరుబాట ను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత నాయకులు పసునూరి యాదయ్య, ఏలూరి మచ్చగిరి , రేగిటి శ్రీను, పసునూరి నారాయణ, చిందం చంద్రమౌళి, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి స్వీకరణ మరియు సన్మాన సభను విజయవంతం చేయండ

**– ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలి**

**– గుండాల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపల్లి సోమన్న**



అధికారం లేకపోయినా ప్రజా క్షేత్రంలో ప్రజాసేవకై సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజాభిమానాన్ని చురగొని తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదాద్రి పుణ్యక్షేత్రంలో నెలకొన్న ఆలేరు నియోజకవర్గం లో 50వేల ఓట్ల మెజారిటీతో తిరుగులేని విజయాన్ని సాధించిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీ సామాజిక వర్గ శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏఐసీసీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ, భావి భారత ప్రధాని గౌరవనీయులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పెద్దలు రాష్ట్ర మంత్రులు నల్లమద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆలోచన చేసి ఎమ్మెల్యే చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నాము.

## సీత్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న సురభి నవీన్ కుమార్



క మెట్పల్లి మండలం కేసీఆర్ తండాలో సీత్ల మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని పశువులు బాగుండాలని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని గిరిజన బంజారాలు ప్రతి ఏటా నిర్వహించే సాంప్రదాయ పండుగ సీత్ల పండుగ అన్నారు ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చెరువులను అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్...





ఇబ్రహీంపట్నం డబ్బా వర్షకొండ గ్రామంలో మంగళవారం చెరువులను అధికారులతో కలిసి పరిశీలించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రానున్న రోజుల్లో వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మెట్పల్లి కాంగ్రెస్ నేతలు...



హైదరాబాద్ గాంధీభవన్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన తెలంగాణ కిసాన్ అధ్యక్షులు సుంకేట అన్వేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన గోవర్ధన్ వాకిటి సత్యం రెడ్డి మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుతు నారాయణ జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి వెంకటగిరి ఎన్నెడ్ల రాములు ఎండి మోహబూబ్ ఖాన్ టిపిసిసి సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి ఎమ్మెల్యే ప్రైజ్ మనీతో సన్మానం...



నాగర్ కర్నూల్ జిల్లా....అచ్చంపేట పట్టణంలో స్థానిక బికే ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విద్యా శాఖ అధికారుల విస్తృతస్థాయి సమావేశంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి అనిల్ ఎనిమిదో తరగతిలో నేషనల్ మీన్స్ కం మెరిట్స్ స్కాలర్షిప్స్ సెలెక్ట్ అయినందుకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, విద్యార్థి అనిల్ ని 5000 రూపాయలు ప్రైజ్ మనీ ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈవొ గోవిందరాజులు, ఎంఇఓ రామారావు, ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చింతగండి కాలువ కనబడడం లేదు అని తహసిల్దార్ కి వినతి పత్రం





: మహాదేవపూర్ మండలంలోని సూరారం రాపల్లి కోట లక్ష్మీపురం గ్రామాల రైతుల ఆయకట్టుకు నిరందించే చింత గండి కాలువ కనబడడం లేదని బుధవారం రైతులు ముల్కల సాంబ రెడ్డి రత్న రమేష్ ఆధ్వర్యంలో రైతులు తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతగండి చెరువు క్రింది సూరారం గ్రామ శివారు లక్ష్మీపురం రాపల్లి కోట గ్రామ 500 ఎకరాల ఆయకట్టు చింతగండి చేరుతుంది కాలువతో పూర్వం నుండి పంటలు పండిస్తున్నారు గత కొద్ది కాలంగా కాలువ పక్కనున్న రైతులు ఆక్రమించుకొడంతో పూర్తిగా నక్ష లో ఉన్న కాలువ కనబడడం లేదని కాలువ ద్వారా సరిపడా నీళు రావడం లేదని దీంతో పంటలకు సరైన నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని దీంతో ప్రతి సంవత్సరం నష్టపోతున్నామని అన్నారు. ఇదే కాక కాలువ పక్కన ఉన్న ఎడ్ల బండి రహదారి, రాపల్లి కోట చర్చి వద్ద నుండి ఎల్కేశ్వరం వరకు ఉన్న రహదారిని కూడా ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మోకాపై పరిశీలించి నక్ష ప్రకారం కనబడని కాలువతోపాటు రహదారులను వెతికి తీసి రైతులను ఆదుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

## 17 పిట్ల 9 ఇంచులకు చేరిన పాకాల నీటిమట్టం. డిఈ రమేష్.



,: కాలుష్య రైత సరస్సులో ప్రపంచంలో పేరు ప్రతిష్టలు గాంచిన పాకాల సరస్సులోకి గత నాలుగు రోజులుగా కురుస్తున్న జల్లులకు 17 పీట్ల 9 ఇంచుల నీటిమట్టం సరస్సులోకి చేరినట్లు ఇరిగేషన్ శాఖ డీఈ పచ్చిమట్ల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ పాకాల సరస్సు ఆయకట్టు రైతులు నారు పోసుకోవడం కోసం నీటిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు త్వరలోనే ఆయకట్టు రైతులకు నీటిని లాంఛనంగా విడుదల చేస్తామని ఆయకట్టు రైతులకు డిఈ తెలిపారు.

## పురుగుల మందు డబ్బా తో నిరసన తెలిపిన రైతులు



గుండాల మండలంలోని పెద్ద పడిశాల గ్రామానికి చెందిన బొడ్డుపెల్లి మల్లమ్మ కదారి కొమరమ్మ రైతులకు సమాచారం లేకుండానే ఆర్ఎస్ఆర్ సరిగా లేదని ఉద్దేశంతో రెవెన్యూ శాఖ వారు తమ సొంత భూమిని పట్టేదారు పాసుబుక్ నుండి తొలగించి నందున నిరసన తెలిపారు.

మా భూమి మాకు ఇప్పించాలి లేదా ఈ పురుగుల మందు తాగి మేము చనిపోతామని తాసిల్దార్ కార్యాలయం ముందు దాదాపు రెండు మూడు గంటలసేపు నిరసన వ్యక్తం చేసి విధులకు ఆటంకం కలిగించారు. ఈ విషయంపై తాసిల్దార్ జల కుమారిని వివరణ కోరగా గతంలో పనిచేసిన తాసిల్దార్ సర్వే నెంబర్లలో ఉండవలసిన భూమికంటే ఎక్కువ ఉన్నందున ఆర్ ఎస్ ఆర్ ఫీల్డ్ మీది విచారణ జరగకుండానే రికార్డులు సరిచూసుకొని తొలగించడం జరిగిందని దాన్ని సరి చేయడానికి ఆప్షన్ వచ్చిన వెంటనే వారి భూమి వారికి చేస్తామని అన్నారు.

ధరణి ప్రకారమే మేము రిజిస్ట్రేషన్లు చేస్తున్నామని పట్టాదారులు ఎలాంటి ఫిర్యాదులు ఉన్న జిల్లా కలెక్టర్లకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# పోసానిపేట గ్రామానికి 33/11 సబ్ స్టేషన్ మంజూరు...

**– సబ్ స్టేషన్ మంజూరుకు కృషి చేసిన ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు..**



కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామంలో ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించిన సందర్భంగా పోసానిపేట గ్రామ రైతులు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పోసానిపేట దుంపేట గ్రామాల రైతులకు కరెంటు సమస్య లేకుండా పోతుందన్నారు ఈ కార్యక్రమంలో రైతులు పిడుగు జలపతి రెడ్డి క్యాతం సంజీవరెడ్డి మొగుళ్ళ మల్లేశం ఎం జి రెడ్డి ఖ్యాతం అనంతరెడ్డి ముధం నరేష్ పిడుగు జలపతి ఏలేటి జలపతి రెడ్డి మొగుళ్ళ మల్లేశం కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి అశోక్ పుటుకపు సంజీవి మొగుళ్ళ రాజం ఎలేటి రాజ్ కుమార్ మారు తిరుపతి తెనుగు నరేష్ తెనుగు చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి నాగరాజు వెలిచాల సత్యనారాయణ పులి హరిప్రసాద్ తిరుపతిరెడ్డి ఉరుమడ్ల కృష్ణమాచారి వేముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ స్టేట్ ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్గా సాయికుమార్ నియామకం....

**– సాయికుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ నేతలు**



హైదరాబాద్ గాంధీ భవన్ లో మంగళవారం తెలంగాణ స్టేట్ ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్గా నియమితులైన మెట్టు సాయి కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మెట్పల్లి కాంగ్రెస్ నేతలు టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుతు నారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన గోవర్ధన్ రెడ్డి వాకిటి సత్యం రెడ్డి జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి వెంకటగిరి ఎన్నెడ్ల రాములు ఎండి మోహబూబ్ ఖాన్ టిపిసిసి సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మపురి అరవింద్ ను పరామర్శించిన ఐఎంఏ నేతలు



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తండ్రి ధర్మపురి శ్రీనివాస్ ఇటీవల మరణించగా మంగళవారం నిజామాబాద్ లో గల వారి స్వగృహానికి వెళ్లి ధర్మపురి అరవింద్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఐఎంఏ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు ఐఎంఏ కోరుట్ల పట్టణ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్

## సిత్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న సురభి నవీన్ కుమార్





ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో సీత్ల మాతను దర్శించుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు గిరిజన బంజారాలు ప్రతి ఏటా నిర్వహించే సాంప్రదాయ పండుగ సీత్ల పండుగ అన్నారు

ఈ కార్యక్రమంలో సురభి నవీన్ కుమార్ తో పాటు భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆదాయపు పన్ను రద్దుకు పెన్షనర్ల పోస్టు కార్డుల ఉద్యమం...



కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ కోసం పీఎఫ్ఆర్ డిఏ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుల హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు ఈ నెల 23 న కేంద్ర బడ్జెట్ లోక్ సభలో ప్రవేశపెట్టనున్న దృష్ట్యా మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో సమావేశమై ప్రధాన మంత్రికి కేంద్ర ఆర్థిక మంత్రికి పోస్టు కార్డులపై వినతులు రాసి ధరూర్ క్యాంపు లో ఉన్న పోస్టల్ డబ్బాలో పోస్టు కార్డులు వేశారు తమకు ప్రతిజ నెలా ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ అంటూ లేదా ఆదాయ పన్ను పరిమితి 15 లక్షలకు పెంచాలని ఆ పోస్టు కార్డుల్లో పేర్కొన్నారు ఈకార్యక్రమంలో పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుల హరి అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ అధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం ధర్మపురి అధ్యక్షులు కండ్లే గంగాధర్ మెట్ పల్లి అధ్యక్షులు గంగారాం జిల్లా ప్రతినిధులు దేవేందర్ రావు సయ్యద్ యూసుఫ్ ఎండి ఎక్బాల్ ప్రసాద్ మధుసూదన్ రావు భీమయ్య హన్మాండ్లు జిల్లా డివిజన్ మండల యూనిట్ల పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు

## ఈనెల 15న కలెక్టరేట్ ఎదుట బీడీ కార్మికుల ధర్నా

: బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15న అదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్లు ఐ. ఎఫ్. టి. యూ జిల్లా నాయకులు వెంకట నారాయణ తెలిపారు. ఆదిలాబాద్ లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ. బీడీ కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీడీ కార్మికులకు చేయూత పథకం కింద 4వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా నాయకులు గంగమ్మ, తారా బాయి, గణేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్లదే బాధ్యత

-మొదటిపేజీ తరువాయి

ఆశ్రయించారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్‌కు ముఖ్యమంత్రి సూచించారు.

**ఎన్ హెచ్‌ఏఐపై చర్చ**

నాగ్‌పూర్–విజయవాడ కారిడార్‌లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల్లో నుంచి రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ–దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్‌ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. హైదరాబాద్ –మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు ఎన్‌హెచ్ ఏఐ అధికారులు అంగీకరించారు.

**గ్రావెల్ రోడ్లు నిర్మించాలి: భట్టి విక్రమార్క**

అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. నాగ్‌పూర్ – విజయవాడ కారిడార్ లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్



పాస్‌లు నిర్మించాలని ఎన్ హెచ్‌ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్‌ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వల్ల రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

**సమన్వయంతో ముందుకు సాగండి**

ఆర్మూర్ – జగిత్యాల – మంచిర్యాల, విజయవాడ – నాగ్‌పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన సీఎం అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్ హెచ్‌ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు.

**రెండు నెలల్లో హైదరాబాద్–విజయవాడ విస్తరణ పనులు**

హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ఓఎస్డీలు శేషాద్రి, మాణిక్ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్ హెచ్‌ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రమవుతున్న డీఎస్సీ వాయిదా ఉద్యమం

**హైదరాబాద్ :** తెలంగాణలో డీఎస్సీ వాయిదా ఉద్యమం రోజు రోజుకూ ఉధృతమవుతోంది. పరీక్షలు వాయిదా వేయాలని విద్యార్థి సంఘాలతోపాటు, అభ్యర్థులు ఉద్యమిస్తున్నారు. వారం రోజులుగా ఉన్నత విద్యాశాఖ కార్యాలయం ముట్టడికి విఫలయత్నం చేస్తున్నారు. చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతలకు దారి తీసింది. ఒకవైపు అభ్యర్థులు నిరసన తెలుపుతున్న సమయంలోనే ప్రభుత్వం డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ ప్రకటించింది. జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు ఉంటాయని, జూలై 11 నుంచి హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతామని తెలిపింది. దీంతో అభ్యర్థులు అర్ధరాత్రి కూడా పోరాటం కొనసాగించారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాన విడుదల చేసిన తొలి ఉద్యోగ నోటిఫికేషన్ డీఎస్సీ. ఫిబ్రవరిలో రేవంత్ సర్కార్ 11,062 టీచర్ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. అంతకుముందు 2023లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కార్ కేవలం 5,089 పోస్టులతో సెప్టెంబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. నవంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించింది. కానీ నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగడంతో పరీక్షలు వాయిదా పడ్డాయి. తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాత నోటిఫకేషన్ రద్దు చేసి, దానికి కొత్తగా మరిన్ని పోస్టులు కలిపి నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే గతంలో చేసుకున్న దరఖాస్తులను పరిగణనలోకి తీసుకునేలా సాఫ్ట్‌వేర్ రూపొందించారు. డీఎస్సీ ఉద్యోగాలు పెరగడంతో డీఎస్సీ పరీక్ష కంటే ముందు టెట్ నిర్వహించాలని ప్రభుత్వంపై ఒత్తిడి రావడంతో రేవంత్ సర్కార్ మరింత మందికి అవకాశం కల్పించేలా టెట్ నోటిఫికేషన్ జారీ చేసింది జూన్‌లో పరీక్ష నిర్వహించి అదే నెలలో ఫలితాలు ప్రకటించింది.ఇక డీఎస్సీ పరీక్షల నిర్వహణకు రేవంత్ సర్కార్ సిద్ధమవుతోంది. ఈ క్రమంలో విద్యార్థి సంఘాలు, డీఎస్సీ అభ్యర్థులు పరీక్ష వాయిదా వేయాలని ఆందోళనలు చేస్తున్నారు. వాస్తవంగా డీఎస్సీ మొదటి నోటిఫికేషన్ గత సెప్టెంబర్‌లో వచ్చింది. దానిని పరిగణనలోకి తీసుకుంటే.. నోటిఫికేషన్ వచ్చి 10 నెలలు కావస్తోంది. చాలా మంది అభ్యర్థులు పది నెలలుగా డీఎస్సీకి




సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో జూన్‌లో కొత్తగా టెట్ రాసిన కొంతమంది కోసం డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని కోరండం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మరోవైపు రేవంత్ సర్కార్ ప్రస్తుతం డీఎస్సీ నిర్వహిస్తే ఇటీవల చేపట్టిన ప్రమోషన్లతో మరో నోటిఫికేషన్ ఇవ్వొచ్చని భావిస్తోంది. తద్వారా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీ నిలబెట్టుకోవాలని భావిస్తోంది. కానీ అభ్యర్థుల మాత్రం పదోన్నతుల తర్వాత ఖాళీ అయిన ఉద్యోగాలను కూడా ఇదే నోటిఫికేషన్‌లో భర్తీ చేయాలని, ఆమేరకు పరీక్ష వాయిదా వేయాలని కోరుతున్నారు.ఇక డీఎస్సీ ఉద్యమం వాయిదా వెనుక బీఆర్ఎస్ నేతలు, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌కు కొనసాగింపుగానే రేవంత్ సర్కార్ ఫిబ్రవరిలో అదనపు పోస్టులు జోడించిందని. గత నోటిఫికేషన్ ప్రకారం.. నవంబర్‌లోనే పరీక్షలు నిర్వహించాలని, కానీ ఇప్పటికే ఆలస్యమైంది. అయినా తెరవెనుక బీఆర్ఎస్ ఉండి ఉద్యమాన్ని నడిపించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉంటే.. పది నెలలుగా డీఎస్సీ కోసం సన్నద్ధం అవుతున్నవారు కూడా తాజా ఉద్యమంపై అభ్యంతరం తెలుపుతున్నారు. ఇప్పటికే తాము వేల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకున్నామని, దాదాపు ఏడాదిగా ప్రిపరేషన్‌లో ఉన్నామని పేర్కొంటున్నారు. ఈ సమయంలో పరీక్ష వాయిదా వేయడం సరికాదంటున్నారు. త్వరగా ఈ డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తే.. ఉపాధ్యాయుల పదోన్నతి తర్వాత ఖాళీ అయిన పోస్టుల భర్తీకి మరో నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. రేవంత్ సర్కార్ కూడా ఇదే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఉపాధ్యాయ అభ్యర్థులు నిరసనలు కొనసాగిస్తున్నా.. రేవంత్ సర్కార్ కూడా ఇప్పటికే డీఎస్సీ నిర్వహణ ఆలస్యమైందన్న భావనలో ఉంది. అందుకే నిరసనలను లెక్క చేయకుండా పరీక్షల నిర్వహణకే మొగ్గు చూపుతోంది. ఈ క్రమంలోనే పరీక్షల షెడ్యూల్ విడుదల చేసింది.

# నిర్లక్ష్యం వీడి కరెంట్ కోతలను అరికట్టండి..

# కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచన

**హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంతో పాటు జిల్లాల్లో కరెంట్ కోతలు సర్వ సాధారణంగా మారాయని ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. కరెంట్ కోతలను నివారించాలని విద్యుత్ అధికారులకు రోజు కొన్ని వేల వినతులు వస్తున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎప్పుడంటే ఎప్పుడు కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో గంటల కొద్ది కరెంట్ కోతలు ఉంటున్నాయని వచ్చిన వార్తా కథనాలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కరెంట్ కోతలు ఉండటం విద్యుత్ నిర్వహణ లోపానికి నిదర్శనం అని పేర్కొన్నారు. విద్యుత్ సౌధ పక్కనే ఉన్న ఆనంద్ నగర్, మాసాబ్ ట్యాంక్‌లో రాత్రి నుంచి ఉదయం వరకు కరెంటుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడితే పట్టించుకునే వారే కరువయ్యారు అని తెలిపారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి కరెంటు కోతలను అరికట్టేందుకు తగిన చర్యలు



తీసుకోవాలని కోరుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం ప్రసంగిస్తుండగా నిన్న కరెంట్ కట్ పాలమూరు జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుండగా 10 నిమిషాల తర్వాత 6:42 గంటల సమయంలో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ఫ్యాన్‌లు, లైట్లు ఆఫ్ అయ్యాయి. ఫంక్షన్‌హాల్‌లో ఉన్న జనరేటర్ సహాయంతో కార్యక్రమం కొనసాగింది. సీఎం వెళ్లిపోయాక విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఎక్కడా నిమిషం కూడా కరెంట్ పోవడం లేదని సీఎం చెప్పారు.. కానీ ఆయన ప్రసంగంలోనే కరెంట్ పోవడం గమనార్హం.

## వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసర రాద్ధాంతం చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

ఫొటోలు బహిర్గతం చేయొద్దని హైకోర్టు ఆదేశించింది. కొన్ని పత్రికల్లో జడ్జి పేరు, మొబైల్ నెంబర్ ప్రచురించినట్లు కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఈ విషయంలో మీడియా సంయమనం, బాధ్యతతో వ్యవహరిస్తుందని నమ్ముతున్నామని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఫోన్‌టాపింగ్ కేసుకు సంబంధించిన వార్త రాసేటప్పుడు మీడియా జాగ్రత్తగా ఉండాలని చెప్పింది. ఫోన్ టాపింగ్ కేసులో ఇప్పటికే ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేశారని గుర్తుచేసింది. అందుకే ప్రస్తుతానికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలనుకోవడం లేదని ధర్మాసనం పేర్కొంది. ఈనెల 23న కౌంటర్ దాఖలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పిన విషయం తెలిసిందే. తదుపరి విచారణను 23కు హైకోర్టు వాయిదా వేసింది. కాగా... పోలీసు శాఖతో పాటు రాజకీయపరంగా కలకలం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దర్యాప్తును ప్రభుత్వం వేగవంతం చేసింది. ప్రణీత్ రావు ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో రోజుకో కొత్త అంశం బహిర్గతమవుతోంది. ఎస్ఐబి కార్యాలయంతో పాటు ఇతర ప్రైవేటు ప్రదేశాల్లోనూ ఫోన్ ట్యాపింగ్ చేశారని ప్రధాన ఆరోపణలు వినిపిస్తుండగా, పోలీసులు ఆ కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు, సీఐ గట్టు మల్లును పోలీసులు విచారించిన విషయం తెలిసిందే.

## పోలీస్ బాస్ డీజీపీగా జితేందర్

-మొదటిపేజీ తరువాయి



ప్రజా ప్రతినిధులు అందరి సూచనలు సలహాలతో పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని శక్తి వంచన లేకుండా రాష్ట్రంలో పోలీస్ శాఖను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని డిజిపి జితేందర్ తెలిపారు అంతకుముందు రాష్ట్ర డిజిపి ప్రత్యేక పూజలు చేసి తన కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు బాధ్యతలు తీసుకున్న డిజిపి జితేందర్ కు సీనియర్ పోలీసు అధికారులు హైదరాబాద్ సైబరాబాద్ పోలీస్ కమిషనర్లు శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా జితేందర్‌ను నియమిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డీజీపీగా ఉన్న రవి గుప్తాను హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. కాగా నూతన డీజీపీగా నియమితులైన జితేందర్ సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

**అంచెలంచెలుగా ఎదిగి..**

పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో రైతు కుటుంబంలో జన్మించిన జితేందర్ 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు ఎంపికయ్యారు. తొలుత నిర్మల్ ఏఎస్పీగా పనిచేసిన అనంతరం బెల్లంపల్లి అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తించారు. అప్పట్లో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా ఉన్నారు. తర్వాత దిల్లీ సీబీఐలో.., 2004%–%06 వరకు గ్రేహౌండ్స్‌లో పనిచేశారు. అనంతరం డీఐజీగా పదోన్నతి పొంది విశాఖపట్నం రేంజ్‌లో బాధ్యతలు నిర్వర్తించారు. అప్పాలో కొంతకాలం పనిచేసి తెలంగాణ ఉద్యమం సమయంలో వరంగల్ రేంజ్ డీఐజీగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ సీఐడీ, ఎంక్వయిరీ కమిషన్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో బాధ్యతలు నిర్వర్తించిన అనంతరం హైదరాబాద్ కమిషనరేట్‌లో ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా పనిచేశారు. తర్వాత తెలంగాణ శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీగా, జైళ్లశాఖ డీజీగా పనిచేశారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆయన 2025 సెప్టెంబరులో పదవీవిరమణ చేయనున్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు రక్షణ లేదా?

-మొదటిపేజీ తరువాయి



అభ్యర్థుల ఆందోళనలను కవరేజ్ చేసేందుకు వెళ్లిన జీ న్యూస్ రిపోర్టర్ పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించిన సంగతి తెలిసిందే. జీ న్యూస్ రిపోర్టర్ చొక్కా పట్టుకుని పోలీసులు లాక్కెళ్లారు. నేను జర్నలిస్టును.. మీ పని మీరు చేసుకోండి.. మా పని మేం చేసుకుంటాం అంటుంటే కూడా పోలీసులు వినిపించుకోకుండా, బలవంతంగా పోలీసు వాహనంలో ఎక్కించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ సర్కార్‌పై ఆయన నిప్పులు చెరిగారు.

ఉస్మానియా యూనివర్సిటీలో జీ న్యూస్ రిపోర్టర్, కెమెరామెన్‌లను అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అని కేటీఆర్ మండిపడ్డారు. విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు వార్తల కవరేజీకి వెళ్లడం నేరమా..? డీఎస్సీ అభ్యర్థుల నిరసన చూపిస్తే పాపమా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

జర్నలిస్ట్‌ల పట్ల పోలీసుల వైఖరిని ఖండిస్తున్నట్లు చెప్పారు. నిన్న బల్కంపేటలో మహిళా జర్నలిస్ట్‌ల పట్ల దురుసుగా ప్రవర్తించారని, ఈరోజు ఓయూలో రిపోర్టర్ గల్లా పట్టి అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జర్నలిస్ట్‌లకు రక్షణ లేదా? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్ట్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నిన్న బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద ఓ మహిళా జర్నలిస్టుతో కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఇవాళ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జీ న్యూస్ రిపోర్టర్ గల్లాపట్టి అక్రమ అరెస్టు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు రక్షణ లేదా..? ప్రజాపాలన అంటే జర్నలిస్టులపై జబర్దస్తీ చేయడమా..?ఉస్మానియా యూనివర్సిటీలో ఎందుకింత నిర్బంధం..? అని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి.. ఉస్మానియాలో ఉద్యమం నాటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. మళ్లీ పోలీసుల బూట్ల చప్పుళ్లు, ముళ్లకంచెలు అడగడుగునా దర్శనమిస్తున్నాయి. జర్నలిస్టుల పట్ల పోలీసుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో పత్రికాస్వేచ్ఛను హరిస్తే సహించే ప్రసక్తే లేదు. వెంటనే జీన్యూస్ జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## సునీల్ కనుగోలు కాదు.. సునీల్ కొనుగోలు.. వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలుపై ఎవరూ ఊహించని విధంగా వీహెచ్ వ్యాఖ్యానించారు. ఆయన సునీల్ కనుగోలు కాదు.. సునీల్ కొనుగోలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు వీహెచ్. గాంధీ భవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఓటమి జరిగింది.. కొన్ని చోట్ల గెలిచారు. ఓటమి గల కారణాలపై ఏఐసీసీ ప్రతినిధులు ఎంక్వైరీ చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఓటమికి గల కారణాలను, ఎవరి ఆలోచన వారు తప్పనిసరిగా చెబుతారు. అన్నింటి కంటే ముందు కొనుగోలును అడగాలి. సీఎంను కాదు. సునీల్ కొనుగోలు ఎలాంటి రిపోర్ట్ ఏం ఇచ్చాడో తెలియదు. సునీల్ కొనుగోలులోనే అంతా ఉంది. ఆయన ఏం రిపోర్టు ఇచ్చిండు అనేది తేలాలి. దీపా మున్షి కూడా ఇక్కడే ఉన్నారు. ఎవరి ఓపీనియన్ వారు చెబుతారు. నేను కూడా ఒక క్యాండిడేట్‌ను. నాకు కూడా తీవ్ర అన్యాయం జరిగింది. నేను చెప్పుకోలేకపోతున్నాను అని వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యసభకు పంపించే అవకాశం ఇస్తే బాగుంటుంది. ఎనిమిదేండ్లలో నాకు ఒక్క పదవి కూడా లేదు. సికింద్రాబాద్‌లో నాకు ఎంపీ టికెట్ ఇస్తే గెలిచేవాడిని. టీ–20 వరల్డ్ కప్ గెలిచిన ఇండియా టీమ్‌కు శుభాకాంక్షలు. సిరాజ్‌కు సీఎం రేవంత్ ప్లాట్, ఉద్యోగం ఇస్తాననడం హర్షణీయం. గతంలో అతని ప్రతిభను చూసి సీఎఫ్ఐ చైర్మన్‌గా నేను సన్మానించాను. ఏపీలో 12 క్రికెట్ స్టేడియాలు ఉన్నాయి.

# ఆపరేషన్ ముస్కాన్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

**విస్తృతంగా ప్రచారం కల్పించండి..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంపై అధికారులతో సమీక్ష**



**కరీంనగర్ :** ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈ నెల 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంపై స్త్రీ శిశు సంక్షేమ, పోలీసు, కార్మిక శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులతో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నుంచి తప్పిపోయిన, పారిపోయిన, బిక్షాటన చేసే 14 సంవత్సరాల లోపు చిన్నారులను గుర్తించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తర్వాత వారికి విద్యాబుద్ధులు నేర్పించేందుకు పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. అలాగే షాపింగ్ మాల్లు, వివిధ దుకాణాలు, అపార్ట్మెంట్లు, వివిధ ప్రాంతాల్లో పని చేసే బాల కార్మికులను గుర్తించాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకునే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అవసరమైతే కేసులు బుక్ చేయాలని సూచించారు. బాల కార్మికులకు సంబంధించిన సమాచారం తెలిస్తే అధికారులు వెంటనే వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్, పోలీసు, కార్మిక శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. బాల కార్మికులకు సంబంధించిన వివరాలు అందించేందుకుగాను ఒక ఫోన్ నెంబర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ ఫోన్ నెంబర్ పై జిల్లాలో అన్ని పట్టణాలు, గ్రామాలు, వాడవాడనా విస్తృతంగా ప్రచారం కల్పించాలని సూచించారు. చిన్నారులు పనిలో కాదు బడిలో ఉండాలని గ్రామ గ్రామాన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారిని ఉన్నతవంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇప్పటివరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో ఎంతమంది చిన్నారులను గుర్తించారు.. వారి సంరక్షణ.. తీసుకున్న చర్యలు.. కేసులు నమోదు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శామ్యూల్, బీసీడీవో అనిల్ ప్రకాష్, డిసిపిఓ శాంత, డిఐఓ సాజిదా హత హరి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రవీందర్, సీడబ్ల్యూసీ మెంబర్ కళింగ శేఖర్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నాయకత్వం మేరకు అందరూ కలిసికట్టుగా పనిచేస్తాం...

**మనలో మనకు భేదభిప్రాయాలు వద్దు....**

**తెలియక అన్న మాటలను మేము వెనక్కి తీసుకుంటున్నాం...**



**మంత్రాలయం :** జిల్లా నాయకత్వం మేరకు అందరం కలిసికట్టుగా పనిచేస్తామని జనసేన నాయకులు లోకేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రమైన కోసిగి లోని స్థానిక ఎస్ సి కమ్యూనిటీ హాల్లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాలుగు మండల నాయకులు అనుమేష్, రామాంజనేయులు, గణేష్, ఏసేబు, సత్య, వీరారెడ్డి,రమేష్, రాజు,హాజీ, మునిస్వామి మారెప్ప, తదితరులు మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి జనసేనలో కొంత అసంతృప్తి ఏర్పడింది. మా జనసేన నాయకులు లక్ష్మన్న పార్టీ ఆదేశాలు లేకుండా నియోజవర్గంలో మండల అధ్యక్ష కన్వీనర్లను నియమించారు. అందులో భాగంగా నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పార్టీ ఆదేశాలు లేకుండా మండల అధ్యక్ష కన్వీనర్లను ఎలా నియమిస్తావని హెచ్చరించడం జరిగింది. దానికి బదులుగా లక్ష్మన్న మా జనసేన నాయకులతో కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేయించారు. అది కాస్త పోలీస్ స్టేషన్ వరకు పోయింది. దానికి ఎస్ఐ గారు ఇరువర్గాలకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ కు పిలిపించి సర్ది చెప్పడం జరిగింది. ఎస్ఐ గారి ఆదేశాలను అనుసరిస్తూ మేము అందరం కలిసికట్టుగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాము. అందులో భాగంగా లోకేష్ మాట్లాడుతూ కొన్ని తెలియక చేసిన తప్పిదం వల్ల కొంతవరకు మా జనసేన నాయకులు ఇబ్బందులు పడ్డారు. కావున మేము కొన్ని అన్న మాటలను తప్పుగా భా విస్తూ వెనక్కి తీసుకుంటూ మనమందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని వారన్నారు. అలాగే వీరారెడ్డి మాట్లాడుతూ లక్ష్మన్న చెప్పించడం ద్వారా నాకు తెలియక కొన్ని మాటలు అన్నాను దానికి మన జనసైనికులు అందరూ నన్ను క్షమిస్తారని ఆశిస్తూ ఇప్పటినుంచి మనమందరం కలిసికట్టుగా ఉందామన్నారు. కావున మంత్రాలయం నియోజవర్గంలో జనసేన కార్యకర్తకు చేయపరిచేది ఏమంటే మన నియోజవర్గంలో జనసేన వర్గ పోరు వద్దు రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజవర్గంలో జనసేన ఇంచార్జి గా ఎవరిని నియమించిన మేమందరం కట్టుబడి ఉంటామని తెలియపరుస్తున్నాము. ఇంచార్జి ని నియమించిన తర్వాత మండల అధ్యక్ష కన్వీనర్లను ఎవరిని నియమించిన వారితో కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, ఈరన్న ఆకాష్ శివలింగ ఉమేష్ ఈరన్న కేశవ్ సిద్దు అబ్దుల్ మల్లి మహబూబ్ దుర్గేష్ యోహాను ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళలు విడాకుల తర్వాత భర్త నుండి భరణం పొందవచ్చు

**న్యూఢిల్లీ :** ముస్లిం మహిళలు విడాకుల తర్వాత భర్త నుండి భరణం పొందవచ్చని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెల్లడించింది. భార్య భరణ హక్కుకు సంబంధించిన కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సీఆర్‌పీసీ)లోని సెక్షన్ 125 ప్రకారం ముస్లిం మహిళలు తమ భర్తల నుంచి భరణం పొందవచ్చని సుప్రీంకోర్టు బుధవారం తీర్పునిచ్చింది.న్యాయమూర్తులు బివి నాగరత్న, అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం.. భార్యకు భరణం పొందే చట్టబద్ధమైన హక్కును సూచించే పాత అతీఖఅలోని సెక్షన్ 125 ముస్లిం మహిళలకు కూడా వర్తిస్తుందని పేర్కొంది. భరణం అనేది దాతృత్వం కాదని, వివాహిత మహిళల హక్కు అని, వారి మతంతో సంబంధం లేకుండా వివాహిత మహిళలందరికీ వర్తిస్తుందని బెంచ్ నొక్కి చెప్పింది.ఫ్యామిలీ కోర్టు మెయింటెనెన్స్ ఆర్డర్‌లో జోక్యం చేసుకోకూడదన్న తెలంగాణ హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేసిన మహ్మద్ అబ్దుల్ సమద్ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. విడాకులు తీసుకున్న ముస్లిం మహిళకు అతీఖఅలోని సెక్షన్ 125 కింద భరణం పొందే అర్హత లేదని, బదులుగా ముస్లిం మహిళల (విడాకుల హక్కుల రక్షణ) చట్టం, 1986 ప్రకారం ఉపశమనం పొందాలని సమద్ వాదించారు."సెక్షన్ 125 పెళ్లయిన మహిళలకు మాత్రమే కాకుండా మహిళలందరికీ వర్తిస్తుందని.. ఈ క్రిమినల్ అప్పీల్‌ను తోసిపుచ్చుతున్నాం" అని తీర్పును ప్రకటిస్తూ జస్టిస్ నాగరత్న అన్నారు.

## డిమాండ్స్ డే సందర్భంగా మున్సిపల్ కార్మికుల ర్యాలీ







**కుత్బుల్లాపూర్ జులై 10 (స్వచ్ఛ తెలంగాణ):** డిమాండ్స్ డే సందర్భంగా దుండిగల్ మండలంలోని మరియు కొంపల్లి లో మున్సిపల్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా గండిమైసమ్మ చౌరస్తాలో ఆశా వర్కర్స్ రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి మాట్లాడుతూ కార్మికులందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వయసు మీరిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల బ్రతుకులు మారడం లేదని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గత ప్రభుత్వంలో కాకుండా కార్మికుల యొక్క సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులందరిని సమీకరించి భవిష్యత్తులో భారీ పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్యం, లక్ష్మయ్య ,జగన్ ,ఎల్లయ్య, సురేష్ ,అమృత ,బాలమణి, సుశీల, మరియు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు హంస పద్మావతి ,విజయ, సుజాత ,పద్మ ,అర్చన, విజయలక్ష్మి ,దుర్గాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ రాకెట్ పై గురి

**విజయవాడ :** బెజవాడ, గుంటూరు కేంద్రంగా సాగుతోన్న ఈ కిడ్నీ దందా ఇప్పుడు ఏపీలో సంచలనం రేపుతోంది. ఇడ్లీలు అమ్మినంత ఈజీగా కిడ్నీలు కొట్టేస్తున్నారు కేటుగాళ్లు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవాళ్లను టార్గెట్‌గా చేసుకొని వల విసురుతోంది కిడ్నీ మాఫియా. ఒక్క కిడ్నీ ఇస్తే చాలు లైఫ్ సెటిలైపోద్ది అంటూ ఎరవేయడంతో నమ్మి మోసపోతున్నారు బాధితులు. కిడ్నీ గ్యాంగ్ కోసం వేట మొదలైంది. బాధితుడు మధుబాబు ఇచ్చిన ఇన్ఫర్మేషన్‌తో యాక్షన్‌లోకి దిగారు పోలీసులు. కేసు నమోదు చేసుకుని కిడ్నీ దందా వెనుకున్న బ్రోకర్లు బాషా, వెంకట్ కోసం గాలింపు ప్రారంభించారు. మొత్తం నాలుగు బృందాలతో ఆపరేషన్ స్టార్ చేశారు గుంటూరు పోలీసులు. ఇప్పటికే వెంకట్ సుబ్రమణ్యంలను గుర్తించారు పోలీసులు. బాషా కోసం గాలింపు ముమ్మరం చేశారు. నిందితుడు విజయవాడకు చెందిన వారిగా గుర్తించారు. విజయవాడలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగిన విజయ ఆస్పత్రికి ఈరోజు వెళ్లి వివరాలు సేకరించనున్నారు. గతంలోనూ విజయవాడ-గుంటూరు కేంద్రంగా కిడ్నీ మాఫియా అరాచకాలు బయటపడటంతో ఈ కేసును సీరియస్‌గా తీసుకున్నారు పోలీసులు. ఈ రాకెట్ వెనుక ఎవరెవరి ఇన్వాల్‌మెంట్ ఉందో తేల్చే పనిలో పడ్డారు. హోంమంత్రి అనిత సైతం కిడ్నీ దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే కిడ్నీ బాధితుడు మధుబాబుకు మెరుగైన వైద్యం కోసం జిజిహెచ్?కు తరలించిన పోలీసులు. గార్లపాటి మధుబాబుకు పెళ్లైంది ఇద్దరు పిల్లలున్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కరీంనగర్ :** కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం పరిశీలించారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలను పర్యవేక్షించారు. ఈవీఎంలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు భద్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే మహేశ్వర్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జాగిరం శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి ప్రతినిది నాంపల్లి శ్రీనివాస్, టిడిపి ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్స్‌డేను జయప్రదం చేయండి

**తుగ్గలి :** దేశవ్యాప్తంగా జూలై 10న నిర్వహించే "డిమాండ్స్ డే" ను జయప్రదం చేయాలని మండల వామపక్ష నాయకులు తెలియజేశారు. లోక్ సభ మరియు అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొంది కేంద్రంలో మరియు రాష్ట్రంలో నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటినుంచైనా కార్మికుల మరియు ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం తుగ్గలి తహసిల్దార్ షర్మిలకు వామపక్ష నాయకులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి కార్మికుల మరియు ప్రజల డిమాండ్లను పరిష్కరించాలని వారు తెలియజేశారు. వాటిలో ముఖ్యంగా లేబర్ కోడ్ ను వెంటనే రద్దుచేయాలని,ప్రైవేటీకరణను, జాతీయ నగదు బదిలీకరణ పథకంలను ఆపాలని,అంగన్వాడీ,ఆశా,మధ్యాహ్న భోజన పథకం,నేషనల్ హెల్త్ మిషన్, సమగ్రశిక్ష,వెలుగు,మెప్మా,ఉపాధిహామి,నేకో, ఆయుష్,సేంద్రియ వ్యవసాయం, 108,104 తదితర అన్ని పథకాల కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి,వారికి కనీస వేతనాలు చెల్లించాలని,వారికి కనీస వేతనం మరియు పెన్షన్ లాంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని,కనీస వేతనాలు నెలకు 26 వేలు చొప్పున నిర్ణయించి అమలు చేయాలని,కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్,కంటింజెంట్,పార్టం,గెస్ట్ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,కాంట్రాక్టరును తొలగించినా కార్మికులను తొలగించరాదని,అందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించి, రెగ్యులర్ చెయ్యాలని వారు తెలియజేశారు. అదేవిధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను అమలు చేసి,నూతన పెన్షన్ స్కీమ్ను రద్దు చేయాలని,విశాఖ స్టీల్ ప్లాంట్ను పూర్తి సామర్థ్యంతో నడపాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి తమ డిమాండ్లను పరిష్కరించాలని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీరాములు,రంగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వేగం ప్రాణ సంకటమే కాక అంగవైకల్యాన్ని కలిగిస్తుంది

**రోడ్ సేఫ్టీ ట్రస్ట్ చైర్మన్ శ్రీరామ్ శర్మ**

**సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు : ఆర్ నరేష్ కుమార్**



**శంకర్పల్లి : జులై-10 :( స్వచ్ఛ తెలంగాణ)** మితిమీరిన వేగం తో వాహనాలను నడిపితే ప్రాణాలు పోవడమే కాక జీవితాంతం నరకం అనుభవించేలా అంగవైకల్యం కూడా ఏర్పడుతుందని రోడ్ సేఫ్టి ట్రస్టు చైర్మన్ శ్రీరాంశర్మ, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వాసవి వొకేషనల్ కళాశాలలో సేవా ఫౌండేషన్ అద్వర్యంలో రోడ్ సేఫ్టి అవగాహణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్లక్షంగా, అతి ఉత్సాహంగా వాహనాలు నడిపితే మీతో పాటు ఎదుటి వాహనదారుల ప్రాణాలకు కూడా హాని కలుగుతుందన్న ఆలోచన ప్రతీ యువతీ యువకలలో ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రాంచందర్, కరెస్పాండెంట్ ప్రియాంకలు మాట్లాడుతూ మేజర్లు కాకుండా వాహనాలు నడిపితే చట్ట రీత్యా జైలు పాలు కావలసి రావడమే కాకుండా కుటుంబ పరువుకు భంగం కలిగించిన వారవుతారని హెచ్చరించారు. అనంతరం రోడ్ సేఫ్టి ట్రస్ట్ చైర్మ శ్రీరాంశర్మ హై కోర్ట్ న్యాయవాది కాబట్టి విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహణ కలిగించి , విధ్యార్థులతో ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు సీ.జైరాంరెడ్డి, సభ్యులు రవి యాదవ్, సన్నిలు పాలొగన్నారు.

## పర్వేద ఎంపీటీసీ చేగూరి వెంకట్ రెడ్డి కి ఘనంగా సన్మానం



**శంకర్పల్లి : జూన్ 10 :( స్వచ్ఛ తెలంగాణ)** బుధవారం మండల పరిధి పర్వేద గ్రామంలో ఐదు సంవత్సరాల పదవీ కాలం విజయవంతంగా ముగించుకున్న సందర్భంగా పర్వేద ఎంపిటిసి వెంకటరెడ్డికి పర్వేద గ్రామ ప్రజలు యువజన సంఘాలు శాలువాలతో పూలమాలలతో స్వీట్లు పంచి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్వేద మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎంపీటీసీగా తన 5 సంవత్సరాల పదవికాలంలో నిజాయితీగా ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో అహర్నిశలు పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లిన యువ నాయకుడు వెంకట్ రెడ్డి అని కొనియాడారు. రానున్న రోజుల్లో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు పొంది, ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, వార్డ్ మెంబర్స్, రవీందర్, నాగేష్, బుచ్చిరెడ్డి, వెంకటేష్ ,జంగయ్య , కో ఆప్షన్ సభ్యులు, సుధాకర్ గౌడ్, జాంగిరి, జైపాల్ రెడ్డి, సుబన్ రెడ్డి , గ్రామ పంచాయతీ అధికారి వసంత, కారోబార్ యాదగిరి,కిష్టారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఆనంద్,సత్యనారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రావణ్,కుమార్, బద్రి వెంకటేష్ గౌడ్, బద్రి కుమార్, బైండ్ల జగదీష్, బైండ్ల వెంకట్, తొంట చందర్, బోడ జేలంధర్, సిద్దులూరి లక్ష్మణ్, పండిత్ గౌడ్, ప్రకాష్, బుగ్గ శ్రీకాంత్ గౌడ్, కటికే సతీష్, ఖాదర్, బద్రి యాదయ్య, వాటర్ రవి, యువజన సంఘాలు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఓఎన్‌జీసీ రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు!



ప్రభుత్వ రంగ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) పునరుత్పాదక ఇంధనం, హరిత హైడ్రోజన్ ప్లాంట్లపై సుమారు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టబోతోంది. 2038 నాటికి నికర శూన్య కర్బన ఉద్గార స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో కంపెనీ అడుగులు వేస్తోంది. మన దేశానికి అవసరమైన ముడి చమురులో 2/3 వంతు, సహజ వాయువులో 58 శాతాన్ని ఓఎన్‌జీసీ ఉత్పత్తి చేస్తోంది. నికర శూన్య ఉద్గార స్థితికి చేరుకునేందుకు మార్గసూచీని మంగళవారం కంపెనీ విడుదల చేసింది. దేశ ఇంధన అవసరాలను తీర్చడానికి హైడ్రోకార్బన్ ఉత్పత్తి పెంచాలని చూస్తున్నప్పటికీ, స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులపైనా దృష్టి సారిస్తున్నట్లు అందులో తెలిపింది. 90 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలు తగ్గుతాయ్: 2030 నాటికి రూ.97,000 కోట్ల పెట్టుబడులతో 5 గిగావాట్ల సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధనం, హరిత హైడ్రోజన్, బయోగ్యాస్, పంప్ స్టోరేజీ ప్లాంట్, ఆఫ్‌షోర్ పవన ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ఓఎన్‌జీసీ వివరించింది. 2035 నాటికి మరో రూ.65,500 కోట్ల పెట్టుబడులతో హరిత హైడ్రోజన్ లేదా హరిత అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపింది. 2038 నాటికి మరో రూ.38,000 కోట్ల పెట్టుబడులతో 1 గిగావాట్ సామర్థ్యంతో ఆఫ్‌షోర్ పవన విద్యుదుత్పత్తి ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. వీటి మొత్తం పెట్టుబడులు సుమారు రూ.2 లక్షల కోట్లకు చేరతాయని వెల్లడించింది. ఈ ప్రాజెక్టుల సాయంతో 90 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించుకుంటామని తెలిపింది.

## బంగారం ధరలు భారీగా దిగొచ్చాయ్?



ఊపిరి పీల్చుకో వినియోగ దారుడా.. బంగారం ధరలు భారీగా తగ్గాయి. గడిచిన వారం రోజులుగా పైపైకి ఎగబాకుతున్న గోల్డ్ రేట్స్‌కి చెక్ పడింది. మూడు రోజుల నుంచి బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఇది గోల్డ్ లవర్స్‌కి కాస్త రిలీఫ్‌ను ఇచ్చే అంశం. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పెరిగినప్పటికీ.. దేశీయంగా ఆ ప్రభావం కనిపించకపోవడం గమనార్హం. అయితే వచ్చేది పండుగల సీజన్ కాబట్టి.. మరోసారి బంగారానికి డిమాండ్ విపరీతంగా పెరగనుంది. దీంతో గోల్డ్ రేట్స్ మళ్లీ భారీగా పెరిగే ఛాన్స్ ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గత 2 రోజులుగా 24 క్యారెట్ల బంగారం ధర రూ. 600 మేరకు తగ్గింది. అటు 22 క్యారెట్ల బంగారం ధర రూ. 550 మేర దిగింది. ఈ క్రమంలో జులై 10న హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందామా.. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బుధవారం 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 67 వేల 100 వద్ద ఉంది. ఇక 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు తులానికి రూ. 73 వేల 200 పలుకుతోంది. విజయవాడ, విశాఖపట్నం నగరాల్లోనూ ఇదే ధర కొనసాగుతోంది. మరోవైపు ఢిల్లీ మార్కెట్లో 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 67 వేల 250 పలుకుతోంది. ఇక 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు తులానికి రూ. 73 వేల 350 వద్ద ఉంది.

# హ్యుందాయ్ నుంచి సరికొత్త కారు..
# సఫారీ, మహీంద్రా కార్లకు గట్టి పోటీ



దేశీయ కార్ల మార్కెట్లో హ్యుందాయ్ కంపెనీ దూసుకుపోతుంది. ఈ కంపెనీ నుంచి లేటేస్ట్ మోడల్స్ మార్కెట్లోకి వచ్చి ఆకర్షిస్తున్నాయి. ఇప్పటికే దీని నుంచి వచ్చి క్రెటా, క్రెటా ఫేస్ లిఫ్ట్ విజయవంతంగా రన్ అవుతోంది. ఇటీవల ఈ కారు సేల్స్ బాగా పెరిగాయి. ఒక్క జూన్ నెలలోనే క్రెటాను 10 వేలకు పైగా కొనుగోలు చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అయితే హ్యుందాయ్ నుంచి కొత్త అల్కాజార్ రావడానికి సిద్ధంగా ఉంది. అయితే దీని గురించిన సమాచారం ముందే లీక్ అయింది. ఆ వివరాలు ఎలా ఉన్నాయో చూద్దాం.. ప్రస్తుతం ఉన్న వినియోగదారుల కోసం అల్కాజార్ ను తయారు చేశారు. ఇందులో %ూజుజ% డేటైమ్ లైట్లు ఉంటాయి. వీటితో పాటు ఆధునీకరించిన బంపర్ కు ఇతర డిజైన్ ట్వీక్ లను అమర్చారు. ఇంటీరియర్ లో డ్యూయెల్ డ్యాష్ బోర్డ్ స్క్రీన్ లేఅవుట్ ఉండనుంది. క్రెటాను పోలిన బాడీలాగా అందంగా కనిపిస్తుంది. మెరుగైన డ్రైవర్ ఫీచర్లు, లెవల్ 2 ఆడాస్ సూట్ ను అమర్చారు. లాంగ్ జర్నీ చేసే వారికి ఆటోమేటిక్ క్లైమేట్ ఇందులో ఉండనుంది. హ్యుందాయ్ అల్కాజార్ ఇంజిన్ సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంది. ఇందులో 1.5 లీటర్ పెట్రోల్, డీజిల్, టర్బో ఇంజిన్లు ఉండనున్నాయి. 6 స్పీడ్ మాన్యువల్, 7 స్పీడ్ ఆటోమేటిక్ గేర్ బాక్స్ తో పనిచేసే ఈ అల్కాజార్ అప్డేట్ ఇంజిన్ ను కలిగి ఉంటుంది. ఇది మార్కెట్లోకి వస్తే టాటా సఫారీ, మహీంద్రా ఞఖఎ700 కార్లకు గట్టి పోటీ ఇవ్వనుంది. ఎస్ యూవీ విభాగంలో ఉన్న ఈ మోడల్ కు సంబంధించిన వివరాలు ఇంకా అధికారికంగా వెలువడలేదు. అయితే వచ్చే పండుగ సీజన్లో దీనిని మార్కెట్లోకి తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. సరికొత్త స్పోర్టీ డిజైన్ తో పాటు స్టాండ్ అవుట్ ఫీచర్లు కలిగిన దీని ధర రూ.16.77 లక్షల ప్రారంభంతో విక్రయించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## క్రెడిట్ కార్డు వాడేవారికి అలర్ట్.. ఈ చార్జీల గురించి తెలుసుకోండి




క్రెడిట్ కార్డుల వినియోగం గణనీయంగా పెరిగింది. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక బ్యాంకుకు చెందిన క్రెడిట్ వినియోగిస్తున్నారు. పైగా కొన్ని ప్రైవేటు సంస్థలకూడా బ్యాంకులతో అనుసంధానమై తమ వినియోగదారులకు క్రెడిట్ కార్డులను సులభంగా అందిస్తున్నాయి. అయితే వాడటానికి అందరూ క్రెడిట్ కార్డులు వాడుతున్నారు గానీ.. దానిపై పడుతున్న చార్జీల వివరాలు పెద్దగా ఎవరూ పట్టించుకోవడం లేదు. అయితే బ్యాంకులు వినియోగదారులకు చెప్పి కొన్ని.. చెప్పకుండా కొన్ని చార్జీలు వసూలు చేస్తాయి. క్రెడిట్ కార్డ్ కంపెనీలు, బ్యాంకులు వేర్వేరు పేర్లతో గణనీయమైన రుసుములను విధిస్తాయి, సరిగ్గా అర్థం చేసుకోకపోతే వాటి వల్ల నష్టపోతాం. మీరు ప్రస్తుతం క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగిస్తున్నా లేదా దాని కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటున్నా.. మీరు ముందుగా వాటిపై పడే చార్జీల గురించి తెలుసుకువాలి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. జాయినింగ్ ఫీజు, వార్షిక ఛార్జీలు.. చాలా క్రెడిట్ కార్డ్‌లకు జాయినింగ్ ఫీజు, వార్షిక ఫీజులు ఉంటాయి చేరే రుసుము ఒక-పర్యాయ చెల్లింపు, అయితే వార్షిక చార్జీ ప్రతి సంవత్సరం పునరావృతమవుతుంది. ఫైనాన్స్ ఛార్జీలు.. మీరు మీ క్రెడిట్ కార్డ్ బిల్లును పూర్తిగా చెల్లించకపోతే, మిగిలిన బ్యాలెన్స్‌పై బ్యాంక్ ఫైనాన్స్ ఛార్జీలను వర్తింపజేస్తుంది. ఈ ఛార్జీల నుంచి తప్పించుకోవడానికి, మీరు మినమమ్ డ్యూ మాత్రమే చెల్లించకుండా మొత్తం బిల్లును క్లియర్ చేయాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. నగదు అడ్వాన్స్ రుసుము.. మీరు మీ క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించి ఏటీఎం నుంచి నగదు తీసుకున్నప్పుడు క్రెడిట్ కార్డ్ కంపెనీలు లేదా బ్యాంకుల ద్వారా ఈ రుసుము విధించబడుతుంది. పెట్రోల్ పంపుల వద్ద సర్‌ఛార్జ్.. క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించి పెట్రోల్ లేదా డీజిల్ కొనుగోలు చేసేటప్పుడు సర్‌ఛార్జ్ వర్తిస్తుందని చాలా మంది కార్డ్ వినియోగదారులకు తెలియదు. ఫారెక్స్ మార్కప్ ఫీజు.. మీరు విదేశాల్లో లావాదేవీల కోసం మీ క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించినప్పుడు, కార్డ్ కంపెనీలు ఫారెక్స్ మార్కప్ రుసుమును వర్తిస్తాయి.

# స్పోర్ట్స్

## భారత్ ఘన విజయం..
# సిరీస్‌లో ముందంజ




జింబాబ్వే పర్యటనలో యువ భారత్ వరుస విజయాలతో దూసుకుపోతుంది. ఆతిథ్య జట్టుతో హరారే వేదికగా జరిగిన మూడో టీ20లో 23 పరుగుల తేడాతో గెలుపొందింది. భారత్ నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జింబాబ్వే 159-6 వద్దే ఆగిపోయింది. ఆ జట్టులో డియోన్ మైయర్స్ (49 బంతుల్లో 65 నాటౌట్, 7 ఫోర్లు, 1 సిక్సర్), క్లైవ్ మదండె (26 బంతుల్లో 37, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ (3-15), అవేశ్ ఖాన్ (2-39) రాణించారు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-1తో ముందంజ వేసింది. వాషింగ్టన్ సుందర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. భారీ ఛేదనలో జింబాబ్వేకు రెండో ఓవర్లోనే షాక్ తగిలింది. అవేశ్ ఖాన్ వేసిన ఆ ఓవర్లో ఓపెనర్ వెస్లీ మద్వెరె (1) అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చాడు. మరుమని (13)ని ఖలీల్ అహ్మద్ 3వ ఓవర్లో పెవిలియన్‌కు పంపాడు. ప్రమాదకర బ్రియాన్ బెన్నెట్ (4)ను అవేశ్ ఖాన్ ఔట్ చేయగా కెప్టెన్ సికందర్ రజా (15) మరోసారి విఫలమయ్యాడు. జొనాథన్ క్యాంప్‌బెల్ (1) నిరాశపరిచాడు. ఈ రెండు వికెట్లూ సుందర్ ఖాతాలోకే వెళ్లాయి. భారత బౌలర్ల ధాటికి జింబాబ్వే 7 ఓవర్లకే 5 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

**ఆదుకున్న మైయర్స్, క్లైవ్**

39 పరుగులకే 5 వికెట్లు నష్టపోయిన జింబాబ్వేను మైయర్స్, క్లైవ్ ఆదుకున్నారు. ఈ ఇద్దరూ భారత బౌలర్లను సమర్థంగా అడ్డుకున్నారు. వేగంగా ఆడకపోయినా వికెట్లను కాపాడుకున్నారు. ఐదో వికెట్‌కు 77 పరుగులు జోడించిన ఈ జోడీని ఎట్టకేలకు సుందర్ విడదీశాడు. 17వ ఓవర్లో క్లైవ్ రింకూ సింగ్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత జింబాబ్వే బ్యాటర్ల పోరాటం ఆ జట్టు ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించింది. అంతకుముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (66), రుతురాజ్ గైక్వాడ్ (49), యశస్వీ జైస్వాల్ (36) రాణించారు. ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 ఈనెల 13న (శనివారం) ఇదే వేదికపై జరుగనుంది.

## కోచింగ్ సిబ్బందిపై కసరత్తు
## అసిస్టెంట్ కోచ్‌గా అభిషేక్ నాయర్?



ముంబై: భారత క్రికెట్ జట్టుకు హెడ్‌కోచ్‌గా నియమితుడైన గంభీర్ తన సహాయక సిబ్బంది ఎంపికపై కసరత్తులు చేస్తున్నాడు. ఐపీఎల్‌లో కేకేఆర్‌తో తనతో పాటు పనిచేసిన అభిషేక్ నాయర్.. గంభీర్‌కు అసిస్టెంట్ కోచ్‌గా ఎంపికయ్యే అవకాశాలు మెండుగా ఉన్నట్టు సమాచారం. నాయర్‌కు గంభీర్‌తో పాటు సారథి రోహిత్‌తోనూ సన్నిహిత సంబంధాలుండటంతో అతడి నియామకం దాదాపుగా ఖరారైనట్టేనని బోర్డు వర్గాలు చెబుతున్నాయి. ఫీల్డింగ్ కోచ్‌గా జాంటీ రోడ్స్ పేరు వినిపించినా దిలీప్‌నే కొనసాగించాలని గంభీర్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. బౌలింగ్ కోచ్‌గా జహీర్ వైపు బోర్డు మొగ్గు చూపిస్తున్నట్టు వినికిడి.

## ‘నాకు అంత వద్దు’
## 2.5 కోట్లు సరిపోతాయన్న ద్రవిడ్



**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్ సాధించిన భారత జట్టుకు చీఫ్ కోచ్‌గా వ్యవహరించిన రాహుల్ ద్రవిడ్ తన గౌరవాన్ని మరింత పెంచుకున్నాడు. టీమ్‌ఇండియా విశ్వవిజేతగా నిలువడంలో కీలకంగా వ్యవహరించిన ద్రవిడ్‌కు ప్లేయర్లతో సమానంగా బీసీసీఐ 5కోట్ల నజరానా ప్రకటించింది. అయితే దీన్ని ఈ క్రికెట్ దిగ్గజం సున్నితంగా తిరస్కరించాడు. కోచింగ్ బృందంలో అందరికి ఇచ్చినట్లే తనకు 2.5కోట్లు ఇవ్వండని, ఎక్కువ వద్దంటూ ద్రవిడ్ స్పష్టం చేశాడు. వాస్తవానికి వన్డే ప్రపంచకప్‌తో ద్రవిడ్ గడువు ముగిసినా..టీ20 వరల్డ్‌కప్ వరకు బీసీసీఐ తీసుకున్న నిర్ణయం కలిసి వచ్చింది.

## అట్కిన్సన్ అదుర్స్
## ఏడు వికెట్లతో విజృంభణ




**లార్డ్స్:** ప్రఖ్యాత లార్డ్స్ వేదికగా వెస్టిండీస్‌తో బుధవారం నుంచి మొదలైన తొలి టెస్టులో మొదటి రోజు ఇంగ్లండ్ సంపూర్ణ ఆధిక్యం ప్రదర్శించింది. తన కెరీర్‌లో తొలి టెస్టు ఆడుతున్న ఇంగ్లీష్ పేసర్ గస్ అట్కిన్సన్ (7/45) ఏడు వికెట్లతో విజృంభించడంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన విండీస్ 41.4 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌట్ అయింది. మికైల్ లూయిస్ (27) టాప్‌స్కోరర్. అట్కిన్సన్.. 35వ ఓవర్లో 3 వికెట్లు తీసి వెస్టిండీస్‌ను కోలుకోని దెబ్బకొట్టాడు. ‘వీడ్కోలు టెస్టు’లో పేస్ దిగ్గజం జేమ్స్ అండర్సన్ ఒక వికెట్ పడగొట్టాడు. రెండో సెషనల్‌లోనే బ్యాటింగ్‌కు వచ్చిన ఇంగ్లండ్ 38 ఓవర్లు ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. జాక్ క్రాలే (76), ఓలీ పోప్ (57) రాణించారు.

# ప్రజ్వల్ కేసులో భవానీ రేవణ్ణకు ‘సుప్రీం’లో ఊరట!

## కానీ, సిట్ అభ్యర్థనతో నోటీసులు పంపేందుకు!



లైంగిక వేధింపుల కేసులో నిందితుడైన ప్రజ్వల్ రేవణ్ణ తల్లి భవానీ రేవణ్ణకు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. ఆమెకు మంజూరైన ముందస్తు బెయిల్‌ను రద్దు చేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం భవానీ రేవణ్ణకు నోటీసులు జారీ చేసింది. ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక వేధింపుల ఆరోపణలున్నాయి. అయితే, ఈ కేసులు రాజకీయం చేయొద్దని ధర్మాసనం మొదట పేర్కొంది. సిట్ విజ్ఞప్తి మేరకు భవానీ రేవణ్ణకు నోటీసులు జారీ చేసేందుకు అంగీకరించింది. సిట్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. భవానీ రేవణ్ణకు హైకోర్టు ఉపశమనం కల్పించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. దాంతో జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ రాజకీయ కారణాలను పక్కనపెట్టి.. హైకోర్టు పేర్కొన్న కారణాలను చూడాలని సూచించారు. నిందితురాలు మహిళ అని, 55 ఏళ్ల వయస్సు ఉంటుందని.. లైంగిన దాడికి పాల్పడ్డట్లు ఆమె కొడుకుపై ఆరోపణలున్నాయని.. మొదట పారిపోయాడని.. ఆ తర్వాత పట్టుబడినట్లు పేర్కొన్నారు. కొడుకు చేసిన నేరాలను ప్రోత్సహించడంలో తల్లి పాత్ర ఏంటీ? ఇందుకు సాక్ష్యాలు ఉన్నాయా? నోటీసులు ఇవ్వాల్సిన అవసరం ఏముంది? అంటూ జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. సీఆర్‌పీసీ సెక్షన్ 164 కింద జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారని, బాధితురాలి నిర్బంధించడంలో భవానీ రేవణ్ణ పాత్ర ప్రస్తావనలో ఉందని ధర్మాసనానికి దృష్టికి సిబల్ తీసుకెళ్లారు. మళ్లీ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. ఓ మహిళకు ఉన్న స్వేచ్ఛ అంశాన్నే తాము పరిశీలిస్తున్నామని.. దోషి అయితే అంతిమంగా విచారణలో తేలుతుందన్నారు. సిబల్ వాదనలు వినిపిస్తూ మహిళ అనే కారణంగా ఆమెకు నేరంలో ప్రమేయం లేదనే అభిప్రాయానికి బెంచ్ రాకూడదని వాదించారు. ఆ తర్వాత భవానీ రేవణ్ణకు నోటీసులు పంపేందుకు ధర్మాసనం అంగీకరించింది. ఇదిలా ఉండగా.. మాజీ ప్రధాని హెడీ దేవెగౌడ మనువడైన ప్రజ్వల్ రేవణ్ణ పలువురిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లుగా ఆరోపణలున్నాయి. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన అనంతరం ఏప్రిల్ 27న జర్మనీకి వెళ్లారు. ఆ తర్వాత సీబీఐ బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేసింది. లైంగిక వేధింపులు, అత్యాచారం కేసులో మాజీ ఎంపీపై ప్రత్యేక కోర్టు మే 18న అరెస్ట్ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే.

# మహారాష్ట్రలో కలవరపెడుతున్న రైతన్నల ఆత్మహత్యలు



దేశానికి అన్నం పెట్టే రైతన్నల ఆత్మహత్యలు కలవరానికి గురి చేస్తున్నాయి. తీవ్ర కరవు, అప్పుల భారం, పంట నష్టం వంటి కారణాల వల్ల రైతన్నలు ప్రాణాలు తీసుకుంటున్నారు. వ్యవసాయం చేయలేక, అప్పులు తీర్చలేక అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు. తాజాగా ఎన్డీయే కూటమి పాలిత మహారాష్ట్ర లో రైతుల ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. అధికారిక నివేదిక ప్రకారం.. మహారాష్ట్రలోని అమరావతి పరిపాలనా విభాగం పరిధిలో ఉన్న ఐదు జిల్లాల్లో ఈ ఏడాది ఇప్పటి వరకూ 500 మందికిపైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. డివిజన్‌లోని అమరావతి, అకోలా, బుల్దానా, వాసిమ్, యవత్మాల్ జిల్లాల్లో ఈ ఏడాది జనవరి – జూన్ మధ్య కాలంలో ఏకంగా 557 మంది రైతులు తనువుచాలించారు. వీరిలో అత్యధికంగా అమరావతి జిల్లాలో 170 మందికాగా, యవత్మాల్‌లో 150 మంది, బుల్దానాలో 111 మంది, అకోలాలో 92, వాసిమ్‌లో 34 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి 53 కేసుల్లో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించింది. సుమారు 284 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు నివేదిక పేర్కొంది. రైతుల ఆత్మహత్య ఘటనలపై అమరావతి లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ నాయకుడు బల్వంత్ వాంఖడే స్పందించారు. రైతుల ఆత్మహత్యలు అత్యధికంగా నమోదయ్యే రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకటని అన్నారు. అయితే, రాష్ట్రంలో అమరావతి అగ్రస్థానంలో ఉందన్నారు. పంట నష్టం, తగిన వర్షపాతం లేకపోవడం, అప్పుల భారం, సకాలంలో వ్యవసాయ రుణాలు లేకపోవటం వంటి ప్రధాన కారణాలు రైతులను ఆత్మహత్య దిశగా నడిపిస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవతీసుకొని రైతుల ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చి వారికి సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## మోదీ హయాంలో పెచ్చుమీరిన నిరుద్యోగం




కాషాయ పాలకులే లక్ష్యంగా ఎస్పీ చీఫ్, ఆ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. యూపీలో స్మార్ట్ సిటీని రూపొందిస్తామని బీజేపీ హామీ ఇచ్చిందనీ, కానీ వారి స్మార్ట్ సిటీలో ఎక్కడచూసినా జలమయమైన రోడ్లు, చెత్తచెదారం పేరుకుపోయిన వీధులు కనిపిస్తాయని ఎద్దేవా చేశారు. కాషాయ పాలకుల హయాంలో ఎటుచూసినా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రజల వాహనాలు లోయల్లో పడిపోతున్నాయని అన్నారు. ఆరోగ్య సేవలు, ఆస్పత్రులు ప్రాథమిక సౌకర్యాలు లేక పడకేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. అఖిలేష్ యాదవ్ బుధవారం ఇటావాలో విలేకరులతో మాట్లాడారు. యూపీలోని హత్రాస్‌లో జరిగిన ఘటన కూడా అధికారుల వైఫల్యం కారణంగానే జరిగిందని ఆరోపించారు. నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని, యువత ఉద్యోగాల కోసం వీధుల చుట్టూ తిరుగుతున్నారని అఖిలేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు యూపీలో వరదల ప్రభావంతో పలు జిల్లాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా, ఫిలిబిత్, లఖింపూర్ ఖేరి జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిపై యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ బుధవారం ఏరియల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వరదలతో 133 గ్రామాల్లో నష్టం వాటిల్లిందని, వేలాది ఎకరాల పంట దెబ్బతిన్నదని వివరించారు. వరదలపై సకాలంలో ముందుజాగ్రత్త చర్యలు చేపట్టడంతో ప్రాణ, ఆస్తి నష్టం భారీగా వాటిల్లకుండా చేయగలిగామని చెప్పుకొచ్చారు.

## ఈడీ కొత్త ఛార్జిషీటు.. 37వ నిందితుడిగా కేజ్రీవాల్




**న్యూఢిల్లీ:** ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కొత్త ఛార్జిషీటు దాఖలు చేసింది. ఈ కేసులో 38 మందిని నిందితులుగా పేర్కొనగా, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేరును 37వ నిందితుడుగా చేర్చింది. ఛార్జిషీటు ప్రకారం, ఈ కేసులో కేజ్రీవాల్‌ను కీలక నిందితుడిగా ఈడీ పేర్కొంది. గోవా ఎన్నికల్లో ముడుపుల సొమ్ము వినియోగించిన విషయం ఆయనకు తెలుసునని వివరించింది. అరవింద్ కేజ్రీవాల్‌కు, మరో నిందితుడు వినోద్ చౌహాన్‌కు మధ్య జరిగిన వాట్సాప్ ఛాట్ వివరాలను ఛార్జిషీటులో ఈడీ ప్రస్తావించింది. గోవా ఎన్నికల సందర్భంగా కె.కవిత వ్యక్తిగత సహాయకుడు రూ.25.5 కోట్ల సొమ్మును వినోద్ ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీకి పంపాడని, అరవింద్ కేజ్రీవాల్‌తో వినోద్‌కు మంచి సంబంధాలున్నాయనే విషయం వారి మధ్య జరిగిన ఛాటింగ్‌తో స్పష్టమవుతోందని ఈడీ పేర్కొంది.

**కేజ్రీవాల్ బెయిలుపై ఈడీ సవాల్..15న విచారణ**

కాగా, మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు మంజూరు చేసిన బెయిలును సవాలు చేస్తూ ఈడీ వేసిన పిటిషన్‌పై జూలై 15న విచారణకు ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు చేపట్టనుంది. కేజ్రీవాల్‌కు జూన్ 20న ట్రయల్ కోర్టు బెయిలు మంజూరు చేయగా, దానిపై హైకోర్టు స్టే ఇచ్చింది.

## భారత్‌తో తమది వ్యూహాత్మక భాగస్వామ్యం



భారత్–రష్యా సంబంధాలపై అగ్రరాజ్యం అమెరికా స్పందించింది. రష్యాతో భారత్ సన్నిహిత సంబంధాలు కొనసాగించడంపై ఆందోళనలు ఉన్నప్పటికీ... భారత్‌తో తమ వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుందని అమెరికా స్పష్టం చేసింది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ, రక్షణ శాఖలు భారత్–రష్యా అధినేతల సమావేశం, సన్నిహిత సంబంధాలపై స్పందించాయి. భారత్, రష్యా మధ్య ఎంతోకాలంగా ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయని పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ మేజర్ జనరల్ ప్యాట్ రైడర్ అన్నారు. తమ వరకు భారత్ తమకు వ్యూహాత్మక భాగస్వామి అన్నారు. రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాలపై తమకు పూర్తి స్పష్టత ఉందని పేర్కొన్నారు. ఈ వారం నాటో శిఖరాగ్ర సదస్సు సమయంలో... మోదీ మాస్కో పర్యటనపై ప్రపంచం దృష్టి సారించిందన్నారు. ప్రపంచ దేశాలకు తాము దూరం కాలేదని వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించుకున్నా ఆశ్చర్యం లేదన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధ నిర్ణయమే ప్రపంచానికి రష్యాను దూరం చేసిందన్నారు. దీనికి రష్యా ఎంతో మూల్యం చెల్లిస్తోందన్నారు. భారత ప్రధాని మోదీ కేవలం రష్యాతోనే కాకుండా జెలెన్స్కీతో కూడా మాట్లాడారని గుర్తు చేశారు. శాంతియుత పరిష్కారానికి భారత్ మద్దతు ఇస్తుందనే భరోసా కల్పించిందన్నారు. భారత్–రష్యా సంబంధాలపై ఆందోళనలు ఉన్నప్పటికీ... తమకు స్పష్టత ఉందని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ అన్నారు. రష్యాతో మైత్రి కొనసాగింపుపై తమ ఆందోళనను భారత్‌కు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామన్నారు.

## భారత్-చైనా సరిహద్దుల్లో 108 కిలోల బంగారం స్వాధీనం




భారత్–చైనా సరిహద్దుల్లో గస్తీ కాస్తున్న ఐటీబీపీ ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్) బలగాలు భారీ ఎత్తున బంగారం స్వాధీనం చేసుకున్నాయి. ఔషధ మొక్కల డీలర్ల ముసుగులో 108 కిలోల బంగారం అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులను భారత భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. ఐటీబీపీ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో బంగారం స్వాధీనం చేసుకోవడం ఇదే ప్రథమం. తూర్పు లడఖ్ లోని చాంగ్ తాంగ్ సబ్ సెక్టార్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. డిప్యూటీ కమాండెంట్ దీపక్ భట్ నాయకత్వంలోని పెట్రోలింగ్ స్క్వాడ్ పక్కా సమాచారంతో స్మగ్లర్లను పట్టుకుంది. వారి నుంచి బిస్కెట్ల రూపంలో ఉన్న బంగారంతో పాటు రెండు ఫోన్లు, ఒక బైనాక్యులర్, రెండు కత్తులు, కొన్ని రకాల చైనీస్ ఆహార పదార్థాలు, కేక్ లు, పాలు స్వాధీనం చేసుకున్నారు. ఐటీబీపీ బలగాలను చూసి స్మగ్లర్లు పారిపోయే ప్రయత్నం చేయగా, వెంటాడి పట్టుకున్నారు.

## డ్రగ్ మాఫియాకు షిండే సర్కార్ వత్తాసు మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్




వర్లి హిట్ అండ్ రన్ కేసులో మహారాష్ట్రలోని ఏక్‌నాథ్ షిండే సర్కార్ లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలె విమర్శలు గుప్పించారు. షిండే సర్కార్ ప్రోత్సాహంతో రాష్ట్రంలో మాఫియాలు చెలరేగాయని ఆరోపించారు. అతని (నిందితుడు మిహిర్ షా) రక్తంలో డ్రగ్స్ ఉండి ఉంటాయి, అతను రక్త పరీక్ష అనంతరం పోలీసుల ఎదుటలొంగిపోయాడని అన్నారు. మిహిర్ షాను పోలీసులు అరెస్టు చేయలేదని చెప్పారు. షిండే సర్కార్ రాష్ట్రంలో డ్రగ్ మాఫియాలకు ఊతం ఇస్తోందని, ప్రభుత్వ తీరు ఇలా ఉంటే ఇలాంటి ఘటనలు జరుగుతుంటాయని అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వ నిర్వాకంతోనే పరిస్థితి ఇలా దిగజారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపన్నుల కోసం షిండే సర్కార్ పనిచేస్తోందని, పేదలకు ఏమైనా జరిగినా ఈ ప్రభుత్వం పట్టించుకోదని దుయ్యబట్టారు. మరోవైపు మహారాష్ట్ర రాజధాని ముంబైలో శివసేన నేత రాజేష్ షా కుమారుడు మిహిర్ మద్యం మత్తులో కారు నడిపి ఓ వివాహిత మరణానికి కారణమైన ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపడుతున్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు మిహిర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో రాజేష్ షాపై శివసేన చర్యలు చేపట్టింది. ఆయన్ని పార్టీ డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించింది. ఈ మేరకు మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన పార్టీ బుధవారం ప్రకటించింది. కాగా, ఈ కేసులో రాజేష్ షా అరెస్టై సోమవారం బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.

# రామనగర పేరు మార్పుపై కర్నాటక సీఎం కీలక వ్యాఖ్యలు




రామనగర పేరు మార్పు వ్యవహారంపై కర్నాటక సీఎం సిద్ధరామయ్య స్పందించారు. రామనగర పేరును బెంగళూర్ సౌత్‌గా మార్చడం పట్ల కాషాయ పార్టీ భగ్గుమన్న నేపథ్యంలో ఈ వివాదంపై సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ నేతృత్వంలో రామనగర జిల్లా నేతలు తనను కలిసి రామనగర పేరును బెంగళూర్ సౌత్‌గా మార్చాలని కోరారని తెలిపారు. ఈ విషయంలో క్యాబినెట్ ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని, ఈ ప్రతిపాదనను క్యాబినెట్ ముందుంచుతామని తాను వారికి చెప్పానని సీఎం వివరించారు. ఇక కర్నాటక ప్రభుత్వం రామనగర పేరును బెంగళూర్ సౌత్‌గా మార్చాలని కసరత్తు సాగించడం పట్ల బీజేపీ విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ హిందూ విద్వేషం, రాముడిపై వ్యతిరేకత ఇప్పుడు పతాకస్థాయికి చేరిందని ఈ వ్యవహారంపై స్పందిస్తూ బీజేపీ నేత షెహజాద్ పూనావాలా ఆరోపించారు. రామజన్మభూమి ఉద్యమాన్ని తాము ఓడించామని రాహుల్ గాంధీ ఇటీవల చెప్పారని, ఇప్పుడు డీకే శివకకుమార్ శ్రీరాముడి పేరు ఉందని రామనగర్ పేరును ఇష్టపడటం లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఇలా ఎంతకాలం హిందువులను వేధిస్తుందని ఆయన ప్రశ్నించారు. హిందుత్వపై కాంగ్రెస్ విద్వేషం విరజిమ్ముతోందని పూనావాలా ఆరోపించారు.

# మీ పాదాలకు మొక్కుతా... సహనం కోల్పోయిన సీఎం నితీష్



**పాట్నా:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పాట్నాలో జరిగిన ఓ కార్యక్రమంలో వేదికపైనే సహనం కోల్పోయారు. ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్యం చేస్తారు. వారితో ముఖాముఖీ మాట్లాడుతూ ఒక్కసారిగా సీట్లోంచి లేచి చేతులు జోడించారు. “మీరు కావాలనుకుంటే...మేము పాదాలకు మొక్కుతాం” అంటూ నితీష్ ఒక ఇంజనీర్‌ను ఉద్దేశించి అనడంతో ఆయన తిరిగి చేతులు జోడించారు. ఆ కాసేపటికే నితీష్ శాంతించారు. ఇటీవల బీహార్‌లో డజనుకు పైగా కాజ్‌వేలు కూలిపోయిన నేపథ్యంలో నితీష్ స్పందన ప్రాధాన్యత సంతరించుకుంది. జేపీ గంగా పాత్‌వే మూడో దశను నితీష్ బుధవారంనాడు ప్రారంభించారు. ప్రస్తుతం దిఘా నుంచి పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వరకూ 12.5 కిలోమీటర్ల పొడవునా వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నారు. అదనంగా మరో 4.5 కిలోమీటర్ల స్ట్రెచ్ నిర్మాణం జరుగుతోంది. ఇది పాట్నా ఘాట్ వరకూ విస్తరించడం జరుగుతోంది. దిఘా నుంచి గైఘాట్ వరకూ ట్రాఫిక్‌ను తెరవడం వల్ల ప్రజలు పాట్నా నగరానికి చేరుకోవడానికి అశోక్ రాజ్ పథ్‌లో రద్దీని నివారించవచ్చు. కాగా, గత రెండు వారాల్లోనే డజనుకు పైగా కాజ్‌వేలు కుప్పకూలడం నితీష్ కుమార్ సర్కార్‌కు తలనొప్పిగా మారింది. ఈ ఘటనల్లో ఎవరూ ప్రాణాలు కోల్పోనప్పటికీ రాజకీయంగా దుమారం రేగడంతో ప్రభుత్వం తక్షణ చర్యలకు దిగింది. 15 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేసి, కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన బకాయిలను నిలిపివేసింది. శివన్, శరణ్, మధుబని, అరారియా, ఈస్ట్ చంపరాన్, కృష్ణగంజ్ జిల్లాల్లో గత 17 రోజుల్లో 10 బ్రిడ్జిలు కూలిపోయినట్టు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. చిన్న వంతెనలు, కాజ్‌వేలు కుప్పకూలడానికి ఇంజనీర్ల నిర్లక్ష్యం, నిఘా లేమి ప్రధాన కారణాలుగా డబ్ల్యూఆర్‌డీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ చైతన్య ప్రసాద్ తెలిపారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net